అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

నర్మెట, సెప్టెంబర్ 27: మండలంలోని వెల్దండకు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోని రవీందర్‌గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతిచెందా డు. సమాచారం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌నాయక్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు నీరేటి సుధాకర్, మాజీ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధి ప్రారంభమయ్యే దగ్గరి నుంచి ముగింపు వరకు జాతీయ రహదారులపై ప్రమాద స్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్టీవో, ఏసీపీలు, అధికారులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనకు కర్రపూజ

బచ్చన్నపేట, సెప్టెంబర్ 27 : హిందూ వాహిని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనకు శుక్రవారం కర్ర పూజ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జయశంకర్ సార్ సేవా సమితి చైర్మన్ కొత్తపల్లి సతీశ్‌కుమార్ పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ విజయ దశమి సందర్భం గా తొమ్మిది రోజుల పాటు దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేయనున్నారని అన్నారు. మండప నిర్మాణం కోసం రూ.21, 116లు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మంచాల రాజశేఖర్, మల్యాల అఖిల్‌మాల, కర్రె ప్రశాంత్, శివకుమార్, కక్కర్ల గణేశ్, అరవింద్, తరుణ్, తేలుకుంటి అజయ్, సిద్దు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


ఆటల పోటీలను ప్రారంభిస్తున్న రాము

దేవరుప్పుల, సెప్టెంబర్ 27: చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు ప్రతిభ చూపాలని జిల్లా విద్యాధికారి కే రాము అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను శుక్రవారం మండలంలోని చినమడూరు ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. రాము మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యముంటుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తాయన్నారు. ఇదిలా ఉండగా మండల స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో రమేశ్, ఫిజికల్ డైరెక్టర్లు ప్రవీణ్‌కుమార్, కిరణ్, యాదగిరి, రవికుమార్, పాండ్యా, ప్రణీత పాల్గొన్నారు

వాచ్‌ఉమెన్ కం చౌకీదార్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నర్మెట, సెప్టెంబర్ 27: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వాచ్ ఉమెన్ కం చౌకీదార్ పోస్టుకు దరఖాస్తులు కోరుతున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బీ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన మహిళా అభ్యరులు పదో తరగతి పాసై 1 జూన్ 2024 తేదీ నాటికి 25 నుంచి 40 ఏళ్లలోపున్న వారు దరఖాస్తు చేయాలని ఆమె కోరారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తులు పంపాలన్నారు.

ముగిసిన 'వేస్ట్ టూ వెల్త్' ఎగ్జిబిషన్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : జనగామ పట్టణంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్లో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వేస్ట్ టూ వెల్త్' ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసిందని డీఈవో రాము తెలిపారు. జిల్లాలోని 60 ఎన్‌జీసీ ఎకో క్లబ్ పాఠశాలల నుంచి 120 మంది విద్యార్థులతో పాటు 60 మంది ఉపాధ్యాయులు ఎగ్జిబిషన్‌కు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఆకర్షణీయమైన కళాకృతులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. నర్మెట కేజీబీవీ విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3 వేలు, దేవరుప్పుల జడ్పీహైస్కూల్ విద్యార్థులకు ద్వితీయ రూ.2 వేలు, బచ్చన్నపేట కేజీబీవీ విద్యార్థులు మూడో బహుమతిగా రూ.1000, తరిగొప్పుల విద్యార్థులకు నాలుగో బహుమ తిగా రూ.500, చీటూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి గా రూ. 500 అందుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
★ I, PAPANI ANUSHA (New Name), previously called POGU PADMAVATHI (Old Name), and R/o H.No. 7-84, Athmakur Vill and Mdl, Hanumakonda Dist-506342. T.G., India and solemnly declare.
NTW-326339

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాముకాటుతో మహిళ మృతి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 27: పాముకాటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని శ్రీమన్నారాయణపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంరెల్లి సారయ్య, అరుణ(49) దంపతులు వ్యవసాయ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం అరుణ పత్తి చేనులో పత్తి తీస్తుండగా పాము కాటేసింది. బాధితురాలిని వెంటనే జనగామలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ మృతి చెందింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 27 : మండలంలోని ఇప్పగూడెం రైల్వే స్టేషన్ యార్డు సమీపంలో రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి జారిపడి మృతి చెందినట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇప్పగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 40 ఏళ్ల వ్యక్తి ఉదయం సుమారు 11 గంటల సమయంలో రైలు నుంచి కిందపడి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచామని తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

జయంతి వేడుకల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కొండాలక్ష్మణ్ బాపూజీకి నివాళులరిస్తున్న ఆర్డీవో వెంకన్న

జనగామ చౌరస్తా/నర్మెట/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్/చిల్పూరు/రఘునాథపల్లి/దేవరుప్పుల, సెప్టెంబర్ 27: : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో బాపూజీ క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజాప్రతినిధిగా కూడా ఉత్తమ సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, పద్మశాలి సంఘం నాయకులు వేముల బాలరాజు, బిట్ల బాబు, పిట్టల సత్యం పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నర్మెటలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ రామనుజాచారి, డిప్యూటీ తహసీల్దార్ వేణు, ఆర్ఐ సాయిబాబా, ఉద్యోగులు అబ్బయ్య, రేణుక, రాజశ్రీ, కవిత, రత్న, ఉపేంద్ర పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి ఆర్డీవో డీఎస్ వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఏవో ప్రకాశ్‌రావు, డీటీ క్రాంతి, ఆర్డీవో సీసీ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్లు అనిల్‌బాబు, నిఖితకుమారి పాల్గొన్నారు. పాలకుర్తిలో కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, డీటీ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేశ్ పాల్గొన్నారు. ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్ నివాళులర్పించారు. మరోవైపు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు మేడారపు సుధాకర్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, చిదిరాల ఎల్లయ్య, చిలుకమారి నాగేశ్వర్, మాచర్ల పుల్లయ్య, బైర్ భార్గవ్, కాటబత్తిని రమేశ్, పెనుగొండ రమేశ్, ఈగ శ్రీనివాస్, కూరపాటి సుదర్శన్, పెనుగొండ వెంకటేశ్వర్లు, మాచర్ల సారయ్య పాల్గొన్నారు. చిల్పూరులో తహసీల్దార్ సరస్వతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది మహేశ్వరి, రజిత, ప్రశాంత్, పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, మేకల నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు. దేవరుప్పులలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కృపాకర్‌రెడ్డి, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, భాగ్య, శ్రీధర్, రికార్డు అసిస్టెంట్ మంజుల, రాజు, ధరణి ఆపరేటర్ నరేశ్,యాకయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో

బచ్చన్నపేట, సెప్టెంబర్ 27 : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అప్పుడే వ్యాధులు విజృంభించవని ఎంపీడీవో వెంకటమల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నరామన్చర్లకు వచ్చిన ఆయన వీధులను పరిశీలించారు. పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ రోడ్లపై చెత్తా చెదారం వేయొద్దని, పంచాయతీ ట్రాక్టర్‌కే అందించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించొద్దన్నారు. పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్, కారోబార్ శ్యామల పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ఇంటి ఆవరణతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ జగన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛతాహిసేవ కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్‌సీలోని పిచ్చి మొక్కలను తొలగించి డోజర్ సాయంతో చదును చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవి, బీరెల్లి రవివర్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొ న్నారు.

కళా రంగంలో రాణించాలి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : యువత చదువుతో పాటు కళా రంగంలో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక జూబ్లీ గార్డెన్‌లో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి యువజనోత్సవ జానపద నృత్య, పాటలు, కవిత్వం, వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చిన యువకులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత పాల్గొన్నారు.

ఖమ్మం వరద బాధితులకు విరాళాల సేకరణ

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 27 : ఖమ్మం వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా ఇన్‌చార్జి గజ్వేల్ ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో విరాళాలు సేకరించారు. దీనికి సంబంధించిన వివరాలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అణువోజు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తమ వంతు కర్తవ్యంగా ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతామన్నారు. చక్రాల రఘు, దరువు అంజన్న, ఎన్ కిరణ్ పాల్గొన్నారు.

రేపు క్రీడాకారుల ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 27 : తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐలయ్య ఆదేశాల మేరకు జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక ఈ నెల 29న చాగల్లులో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపుతామని తెలిపారు. రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ జూనియర్స్ బాల బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్ అక్టోబర్ 3 నుంచి 5 వరకు సంగారెడ్డి జిల్లా నా రాయణఖేడ్‌లో జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేయాలి

మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్/రఘునాథపల్లి, సెప్టెంబర్ 27 : నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారానని చెబుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తొమ్మిది నెలల్లో ఎన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లిలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో నాటి సీఎం కేసీఆర్ సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో తాను అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిపానని వివరించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా నియోజకవర్గంలో ఏడు రిజర్వాయర్లు నిర్మించామన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రూ.37.5 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, సాగునీటి సమస్య పరిష్కారానికి రూ.104 కోట్లు మంజూరు చేయించానన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ కాకుండా కడియం శ్రీహరి అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణుల శ్రమతో గెలిచిన కడియం ఉప ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదనడం విడ్డూరంగా ఉందన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరికి నైతిక విలువలుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు మారపాక రవి, చాడ సరిత, కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాల అధ్యక్షులు మాచర్ల గణేశ్, జయపాల్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సురేశ్, ఒగ్గు రాజు, కుంభం కుమార్, రంజిత్, చిట్టిబాబు, మాతంగి దేవయ్య, బాబు, ఏసుబాబు, నాయిని నరేశ్, పావని, గోళి కవిత పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్‌గా ముసిపట్ల విజయ్, నియోజకవర్గ ఇన్‌చార్జిగా గవ్వాని నాగేశ్వర్‌రావు, మండల అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రాజయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముష్పట్ల విజయ్, యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరీశ్ గౌడ్, నాయకులు మనోజ్ రెడ్డి, మారపాక రవి, శాగ సురేశ్, లోకుంట్ల సృజన్, ముప్పిడి సాంబ, ముక్క పరశురాములు, బొంగు ఐలయ్య, ప్యారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో 65989 ఎకరాల్లో సన్నరకం, 137406 ఎకరాల్లో దొడ్డు రకం ధాన్యం రైతులు సాగు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 5,109 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దానికోసం జిల్లాలో 94 ఐకేపీ, 84 పీఏసీఎస్, 2 ఇతరులు కలిపి మొత్తంగా 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలన్నింటిని ప్రారంభించాలని ఆదేశించారు. అవసరమైన టార్పాలిన్, గన్ని బ్యాగ్స్, తేమ కొలిచే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా డాక్యుమెంటేషన్ ప్రక్రియ సరిగ్గా నిర్వహిస్తూ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వసంత, డీసీఎస్‌వో సరస్వతి, డీఏవో రామారావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

నేడు రేబీస్ టీకా శిబిరం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : జిల్లాలోని అన్ని మండలాల్లో శనివారం నిర్వహించే రేబీస్ టీకా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ఇచ్చే రేబీస్ వ్యాధి నివారణ టీకా ప్రచార వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో రేబీస్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పెంపుడు కుక్కలకు రేబీస్ టీకాను ఇప్పించాలని జంతు ప్రేమికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ నర్సయ్య, దేవేందర్, హఫీజ్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : టీఎన్జీవోస్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ రెవెన్యూ అధికారులకు ఆరేళ్లు, పన్నెండేళ్ల ఇంక్రిమెంట్స్‌తో పాటు ప్రొబేషన్ డిక్లేర్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని ఉద్యోగులకు జనగామ పరిసర ప్రాంతాల్లో ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూమిని ఇప్పిస్తే హౌసింగ్ సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు అవసరమైన భూకేటాయింపుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కూనూరులో మండల స్థాయి క్రీడలు ప్రారంభం


క్రీడలను ప్రారంభిస్తున్న అతిథులు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 27 : ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలు స్థానిక కూనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలను క్రీడా కన్వీనర్ ఆకుల సాయికుమార్ వెల్లడించారు. మండల విద్యాధికారి ఎండీ పర్వేజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణకు, ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం 14, 17 ఏళ్ల విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో రాణించిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని పీడీ సాయికుమార్ తెలిపారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు

చిల్పూరు, సెప్టెంబర్ 27 : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. హెచ్ఎం గుడిమల్ల సంపత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ముచ్చ రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడలకు విరాళం మాజీ సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, తాళ్లపల్లి ఉమాసమ్మయ్య, ఉద్దెమారి రాజ్‌కుమార్, కేశిరెడ్డి ప్రత్యూషామనోజ్‌రెడ్డి, నాయకులు యల్లంభట్ల కరుణాకర్‌శర్మ, ఇల్లందుల సుదర్శన్, గజ్జెల దామోదర్, తాళ్లపల్లి క్రాంతికుమార్, దోమ రవీందర్‌రెడ్డిని అభినందించారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్ సమద్‌కు అవార్డుపై టీఎస్ మీసా హర్షం


సమద్‌ను సన్మానిస్తున్న టీఎస్ మీసా జిల్లా కమిటీ ప్రతినిధులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : జనగామ పట్టణంలోని 28వ వార్డు మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎండీ సమద్‌కు రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ కౌన్సిలర్ అవార్డు ఇవ్వడంపై తెలంగాణ మైనార్టీ ఉద్యోగుల సంఘం (టీఎస్ మీసా) జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సమద్‌ను ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా టీఎస్ మీసా జిల్లా అధ్యక్షుడు ఎండీ అంకుషావలి మాట్లాడుతూ నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, కులమతాలకు అతీతంగా ప్రజా సేవ చేస్తున్న సమద్‌ను సన్మానించడం ఆనందకరమని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మహ్మద్ ఖాజాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మీసా స్టేట్ కోఆర్డినేటర్ తాహసిన్, ముజ్తాహిద్, జలీల్, మతీన్ అథర్, అక్బర్, అఫ్జల్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 27 : మండలంలోని తాటికొండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఇదిలా ఉండగా సొంత ఖర్చులతో వినాయకుడి మండపం ఏర్పాటు చేయించినందుకు పద్మశాలి కులస్తులు సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఆర్ వెంకటేశ్వర్లు, సిద్దుల సుదర్శన్, రమేశ్, లాల్ రమేశ్, ఘనపురం శ్రీనివాస్, లింగయ్య, ఎన్ సురేశ్, సిద్దుల అరవింద్, తిరుపతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

నీటిని విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

లింగాలఘనపురం, సెప్టెంబర్ 27 : నవాబుపేట రిజర్వాయర్ ద్వా రా గుండాల మండలంలో వరి పొ లాలకు సాగునీరందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నవాబుపేట రిజర్వాయర్ నుంచి యా దాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి సాగు నీటిని విడుదల చేశారు. ఐలయ్య మాట్లాడుతూ గుండాల మండలంలోని 32 చెరువులకు ఈ రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలను అందించడంతో 29 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. కెనాల్‌లో బండ్లగూడెం దగ్గర, ఇతర ప్రాంతాల్లో మట్టి దిబ్బలు , పిచ్చి మొక్కలు పెరిగాయన్నారు. వీటిని సత్వరమే తొలగించాలని, మైనర్ రిపేర్లుంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ ప్రవీణ్, పార్థసారది, ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎస్సై

మాట్లాడుతున్న ఎస్సై సతీశ్

బచ్చన్నపేట, సెప్టెంబర్ 27 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై కంకల సతీశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాలను ఎస్సై ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తరగతి గదికే అంకితం కాకుండా ఆసక్తి ఉన్న ఆటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు పృథ్వీరాజ్ , రామచంద్రం, నర్సింహారెడ్డి, చంద్రమోహన్, బాలరాజు, మల్లారెడ్డి, లక్ష్మి, విజయలక్ష్మి క్రీడాకారులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి రూ.51 వేలు విరాళం

మంగు వేదప్రకాశ్ శ్రీలత దంపతులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 27 : చిల్పూరులోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆల యం వద్ద నిర్మిస్తున్న కల్యాణ మండపానికి రూ.51 వేలు విరాళం అందించినట్లు మంగు వేదప్రకాశ్, శ్రీలత దంపతులు తెలిపారు. మండలంలోని శివునిపల్లికి చెందిన వీరు విలేకరులతో మాట్లాడారు. సుమారు రూ.15 లక్షలతో శిల్పి పొన్నుస్వామిచే కల్యాణ మండపం నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారుల కోరిక విరాళం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ

రఘునాథపల్లి, సెప్టెంబర్ 27 : మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పడికే ఎల్లాజీ, అరుణ-క్రాంతి దంపతులు శుక్రవారం బూట్లు, సాక్సులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రైవేట్ మోజులో పడి చిన్నారుల భవిష్యత్తును నాశనం చేయొద్దని వారు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈవో విష్ణువర్ధన్‌రెడ్డికి సన్మానం

లింగాలఘణపురం, సెప్టెంబర్ 27: ఎంఈవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్‌రెడ్డిని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఈవోను కోరగా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కాంపెక్స్ హెచ్ఎంలు మల్లికార్జున్, శ్రీలత, యాదగిరి, నర్సింహులు, రవికుమార్, భికోజీ, లక్ష్మణ్, మహిపాల్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

రఘునాథపల్లి, సెప్టెంబర్ 27: మండలంలోని కోమల్లకు చెందిన అమనగంటి కృష్ణ ఇటీవల అనారోగ్యం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2001-02 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.32 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

నీర్మాలలో పోషణ మాస వేడుకలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 27: మండలంలోని నీర్మాల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణమాస వేడుకలను నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి చిన్నారులతో బెలూన్లను ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజు, ఏఎన్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, ఉమ, ఆయా రేణుక పాల్గొన్నారు.

మాతృభాషలో నైపుణ్యం సాధించాలి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

పాలకుర్తి, సెప్టెంబర్27: విద్యార్థులు మాతృభాషల్లో నైపుణ్యం సాధిస్తే ఇతర అంశాలను సులభంగా అవగాహన చేసుకోవచ్చని కవి, రచయిత డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయం శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన సభలో శంకరమంచి శ్యాంప్రసాద్ రచించిన శంకరమంచియం పుస్తకాన్ని ఎంఈవో పోతుగంటి నర్సయ్య ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు ఓరుగంటి రమేశ్, నరసింహమూర్తి, సోమయ్య, జత్రుత, కందుకూరి రవి, వెంకటయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ సీజ్

రఘునాథపల్లి, సెప్టెంబర్ 27: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గండికోట రాజశేఖర్ నిడిగొండ వాగు నుంచి శుక్రవారం అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక నింపుకొని వస్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. అతడి వద్ద అనుమతి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మానవ సేవే మాధవ సేవ : డీఈవో

పాలకుర్తి,సెప్టెంబర్ 27: మానవ సేవయే మాధవ సేవని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు జడ్పీ స్కూల్‌లో వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు రమేశ్‌బాబు, నిర్మల, దయాకర్, చంద్రమోహన్, యాదగిరి, మధుకర్ పాల్గొన్నారు.

ఘనంగా వయో వృద్ధుల వారోత్సవ ర్యాలీ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు ఏరియా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు శుక్రవారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల వారోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఆర్డీవో కొమురయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రుల బాధ్యతను వారి పిల్లలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జడ్పీ సీఈవో సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం పోస్టుల భర్తీపై అభ్యంతరాల స్వీకరణ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 27 : ఎన్‌హెచ్ఎం స్కీమ్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీపై గురువారం ప్రకటించిన మెరిట్ జాబితాలో అభ్యర్థులు ఎవరికైనా అభ్యంతరాలుంటే శనివారం మధ్యాహ్నం 2 గంటలలోపు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత పత్రాలతో సంప్రదించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్ తెలిపారు.